


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 17, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

ఇక సూపర్ ఫాస్ట్‌గా అమరావతి నిర్మాణం

## సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం

**అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు**

**జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు నేడు ఒప్పందం**



ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు ఏపీ కేబినెట్ సమావేశం

**సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ**

**పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

**అమరావతి పనులకు పచ్చ జెండా ఊపనున్న కేబినెట్**



## పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి: ప్రధాని మోదీ

**శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ**

**2002 గుజరాత్ అల్లర్లపై వివరణ**

**తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు. తన మొదటి

(మిగతా 2వ పేజీలో)

## ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు: సీఎం రేవంత్

**స్టేషన్ ఘనపూర్ లో ప్రజాపాలన సభ.. హాజరైన రేవంత్**

**తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని వెల్లడి**



తనను, తన కుటుంబాన్ని, తన పిల్లలను తిట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధపడ్డారని, కానీ గత ఐదారేళ్లుగా వారు చేసిన పనే ఈరోజు ఆయన మీదకు తిరిగి వెళ్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామని, మనం చేసింది మనకు తిరిగి వస్తుందని భావిస్తుంటామని పేర్కొన్నారు. అందుకే రేవంత్ రెడ్డి చేసింది ఆయనకు వాపస్ (తిరిగి) వచ్చిందని పేర్కొన్నారు. ఆయన మొదలుపెట్టిన విష సంస్కృతి తిరిగి ఆయన మెడకే చుట్టుకుందని ఆమె అన్నారు. తద్వారా, మనం ఏది చేస్తామో అదే తిరిగి వస్తుందని ముఖ్యమంత్రి విషయం ద్వారా మనకు రుజువైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులం హుందాగా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకే, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆ తర్వాత మాట్లాడదామని చెప్పామని వెల్లడించారు. కానీ అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారని, కానీ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. 'ఎవరైనా సరే నేను బట్టలూడదీసి బజారులో ఊరేగిస్తా'నని రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ రోజు చరిత్రలో బ్లాక్ డే అని ఆమె అన్నారు. తన కుటుంబాన్ని తిడుతున్నారని చెబుతూనే, ఆయన ప్రయోగిస్తున్న భాష సరిగ్గా లేదని అన్నారు. యథా రాజా తథా ప్రజ కాబట్టి మీరు మాటలు మాట్లాడటం ఆపివేయాలని సూచించారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగ తీర్మానానికి ధన్యవాదాలు చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలికి వచ్చారని చెప్పారు. ఆ సమయంలో, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులం ఆయనను డిమాండ్ చేశామని

(మిగతా 2వ పేజీలో)



## సీఎం మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు: హరీశ్

**సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు**

**రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని వెల్లడి**

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్**

తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని

(మిగతా 2వ పేజీలో)

## ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి



## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది:మంత్రి బండి సంజయ్

తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి..

**పెనుగాలులకు ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు**

**వంద కి.మీ. వేగంతో వీచిన గాలులకు రోడ్లపై వాహనాలు బోల్తా**

**మిన్నెసొటా, సౌత్ డకోటాలకు పొంచి ఉన్న మంచు తుఫాన్ ముప్పు**



అగ్రరాజ్యం అమెరికాను టోర్నడోలు వణికిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో పెనుగాలులు విధ్వంసం సృష్టించాయి. వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలు బోల్తాపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 34 మంది మృత్యువాత పడ్డారని అధికారులు

(మిగతా 2వ పేజీలో)

# కాప్రా సర్కిల్‌లో అడ్డు అదుపులేని అక్రమ నిర్మాణాలు

- జిహెచ్ఎంసి ఖజానాకు భారీ గండి
- చేతులెత్తేసిన టౌన్ ప్లానింగ్ విభాగం.. డిసి,ఏసిపి పర్యవేక్షణ కరువు
- అందిన కాడికి దండుకుంటున్న నాయకులు,సిబ్బంది





కాప్రా,వార్త మిర్రర్,మార్చ్16:కాప్రా సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న పట్టించుకునే నాధుడు లేని స్థానికులు విమర్శిస్తున్నారు.ఆదాయానికి కోట్ల రూపాయల గండిపడుతున్న చిత్తశుద్ధి లేని అధికార యంత్రాంగం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపిస్తున్నారు.కూలి నాలి చేసుకొని పైసా పైసా కూడబెట్టుకొని నాలుగు గదులు నిర్మించుకునే సామాన్యులపై విరుచుక పడే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు,సిబ్బంది బడా బాబులకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు పనితీరును తప్పుపడుతున్నారు.కాప్రా,ఏఎస్ రావు నగర్,చర్లపల్లి, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ లోని ఏ కాలనీలో అడుగుపెట్టినా అక్రమ నిర్ణయాలు నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి.పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారుల ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చాం,చర్యలు తీసుకుంటాం,ప్రొటెక్షన్ కోసం పదుల సంఖ్యలో లెటర్లు రాసిన దాఖలాలు ఉన్నాయి, అయినా పోలీస్ ప్రొటెక్షన్ లభించడం లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు నిర్మాణాలు చేపడుతూ మరోవైపు సున్నాలు వేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు.రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఉందా ఫిర్యాదు చేసిన తలా తోకా లేని సమాధానాలు ఇస్తున్నారని వాపోతున్నారు.తీసుకుంటున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు పొంతననే లేదని వాటిని అరికట్టడంలో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంద, రెండు వందల గజాలు కాదు ఏకంగా వెయ్యి గజాల స్థలంలోను అక్రమ నిర్మాణాలు నిలుస్తున్నాయంటే కాప్రా సర్కిల్లోని టౌన్ ప్లానింగ్ విభాగం ఏ స్థాయిలో పనిచేస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు.భవాని నగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా 12 కమర్షియల్ షెటర్లు, నార్త్ కమల నగర్ లో సుమారు వెయ్యి గజాల స్థలంలో ఏకంగా భారీ షెడ్డు నిర్మాణం,శ్రీనివాస




నగర్లోని సాయి గంగా ఫంక్షన్ హాల్ పైన సుమారు నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అదనపు ఫ్లోర్ నిర్మాణం జరుగుతున్న అధికారులకు కనిపించడం లేదా లేక మామూళ్లతో చూసి చూడంగా వ్యవహరిస్తున్నారని అని ప్రశ్నిస్తున్నారు.పైన పేర్కొన్న ఈ మూడు నిర్మాణాలతోనే జిహెచ్ఎంసి కి సుమారు 30 లక్షల రూపాయల ఆదాయానికి గండి గండి పడుతుందంటే,సర్కిల్లోని ఆరు డివిజన్లో అడుగడుగునా జరుగుతున్న నిర్మాణాల వల్ల ఎన్ని కోట్ల రూపాయలను నష్టపోతుందో అర్థం చేసుకోవచ్చని వారంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్,మేయర్,సీసీపీ,ఈస్ట్ జోనల్ కమిషనర్,జోనల్ సిపి,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లు స్పందించి కాప్రా సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు.

## పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి: ప్రధాని మోదీ

పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ... గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు. 2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

## సీఎం మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు: హరీశ్

ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు. రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు. రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

# పవిత్ర రంజాన్ మాసంలో ఎతికాఫ్ ఒక ముఖ్యమైన ఇబాదత్!

**ఇది ఒక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక జీవితాన్ని మరింత శక్తివంతం చేస్తుంది.!**

**ముస్లింలు మసీదు లో కొంత కాలం గడపడం ద్వారా దైవసాన్నిధ్యాన్ని అన్వేషిస్తారు..!!**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : పవిత్ర రంజాన్ మాసంలో ఎతికాఫ్ ఒక ముఖ్యమైన ఒక్క ముఖ్యమైన పూజ క్రియా ఇది ప్రతి ముస్లింకు తప్పనిసరి కాదు. కానీ ఒక వీధి లో ఎవరైనా ఒక ముస్లిం వ్యక్తి ఎతికాఫ్ నిర్వహించడం తప్పనిసరి. ఎక్కువ మంది నిర్వహించడం అది వారి ఇష్టానుసారం.ఎతికాఫ్ అనేది మసీదులో నిర్ణీత సమయం పాటు ఉండి, ఇబాదత్ (ఆరాధన)లో మునిగి ఉండటం. ఇది రంజాన్ నెలలో చివరి 10 రోజులు చేయడం ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, ఎందుకంటే ఈ సమయంలో లైలతుల్ కద్ర్ (కద్ర్ రాత్రి అంటే దివ్య ఖుర్ఆన్ అవతరించిన రాత్రి) వస్తుంది, ఇది ఇస్లామిక్ విశ్వాసం ప్రకారం చాలా పవిత్రమైన రాత్రి. అయితే, ఎతికాఫ్ అనేది ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభవం, దీని ద్వారా వ్యక్తి తన ఆత్మను శుద్ధి చేసుకుని దైవసాన్నిధ్యాన్ని అన్వేషిస్తాడు. దీన్ని ఒక స్వచ్ఛమైన మరియు నిష్కల్మషమైన హృదయంతో చేయాలి. ఎతికాఫ్ సరిగ్గా నిర్వహించడానికి కొన్ని నియమాలు మరియు దశలు ఉన్నాయి. ఎతికాఫ్ ను ఎలా నిర్వహించాలో క్రింది విధంగా వివరించబడింది:

### ఉద్దేశ్యం (నియ్యత్)

ఎతికాఫ్ ను ప్రారంభించే ముందు, దైవ ప్రీతి కోసం ఈ ఇబాదత్‌ను చేస్తున్నానని ఉద్దేశ్యం (నియ్యత్) తీసుకోవాలి. ఇది హృదయంలో లేదా మౌఖికంగా చెప్పవచ్చు.

### మసీదులో ప్రవేశించడం

ఎతికాఫ్ కోసం మసీదులో ప్రవేశించాలి. స్త్రీలు కూడా ఇతికాఫ్ చేయవచ్చు, కానీ వారు తమ ఇంట్లో ప్రార్థనా కోణంలో ఉండాలి.

### కాల వ్యవధి

ఎతికాఫ్ సాధారణంగా రంజాన్ చివరి 10 రోజులు చేస్తారు.

### మసీదులో నివాసం

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి మసీదులో నివసించాలి. ఆహారం, నిద్ర మరియు ఇతర అవసరాల కోసం మసీదు నుండి బయటకు రాకూడదు. అయితే, అత్యవసర పరిస్థితులలో (ఉదా: శౌచాళయం ఉపయోగించడం, అత్యవసర వైద్య సహాయం) బయటకు వెళ్లవచ్చు. ఇది తప్ప మిగతా సందర్భాలలో బయటకు వెళ్లడం నిషేధించబడింది.




### ఇబాదత్‌లు

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి ఎక్కువ సమయం ప్రార్థనలు (సలాత్), ఖుర్ఆన్ పఠన, దుఆలు మరియు జిక్ర్ (దైవస్మరణ)లో గడపాలి. ఇది ఆధ్యాత్మిక శుద్ధికి దోహదపడుతుంది.

### ప్రపంచ వ్యామోహాల నుండి దూరం

ఎతికాఫ్ సమయంలో ప్రపంచ వ్యామోహాల నుండి దూరంగా ఉండాలి. అనవసరమైన మాట్లాడడం, వినోదాలు మరియు ఇతర ప్రాపంచిక కార్యకలాపాలను తప్పించుకోవాలి. ఇది ఆధ్యాత్మిక శుద్ధిని కాపాడటానికి ముఖ్యమైనది.

### వ్యాపారం మరియు వాణిజ్యం

ఎతికాఫ్ సమయంలో వ్యాపారం మరియు వాణిజ్యం చేయడం నిషేధించబడింది.

### అనవసరమైన సంచారం

ఎతికాఫ్ సమయంలో అనవసరమైన సంచారం (మసీదు లోపల కూడా) తప్పించుకోవాలి.

### ఎతికాఫ్ ముగింపు

ఎతికాఫ్ కాల వ్యవధి ముగిసిన తర్వాత, మసీదు నుండి బయటకు వచ్చి సాధారణ జీవితానికి తిరిగి వెళ్లవచ్చు.

### సాంఘిక బాధ్యతలు

ఎతికాఫ్ సమయంలో కూడా సాంఘిక బాధ్యతలను నిర్వహించడం అవసరం. ఉదాహరణకు, కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించడం. ఎతికాఫ్ ఆచరణ వల్ల అనేక ఆధ్యాత్మిక, మానసిక మరియు సామాజిక లాభాలు ఉన్నాయి. ఇది ఒక వ్యక్తిని దైవభక్తి, ఆత్మనిగ్రహం మరియు ఆత్మసాక్షాత్కారం వైపు దారి తీస్తుంది. కొన్ని ప్రధాన లాభాలు ఇలా ఉన్నాయి:



### దైవసాన్నిధ్యంలో ఏకాగ్రత

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి మసీదులో ఉండి, ప్రార్థన, ఖుర్ఆన్ చదవడం, జిక్ర్ (దైవస్మరణ) మరియు ఇతర ఇబాదత్లలో మునిగి ఉంటాడు. ఇది దైవసాన్నిధ్యంలో ఏకాగ్రతను పెంచుతుంది.

### ఆత్మనిగ్రహం మరియు స్వయం నియంత్రణ

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి ప్రపంచ వ్యామోహాల నుండి దూరంగా ఉంటాడు. ఇది ఆత్మనిగ్రహం మరియు స్వయం నియంత్రణను అభివృద్ధి చేస్తుంది.

### లైలతుల్ కద్ర్ (కద్ర్ రాత్రి) యొక్క ఆశీర్వాదాలు

ఎతికాఫ్ ప్రత్యేకంగా రంజాన్ చివరి 10 రోజులు చేయడం వల్ల, లైలతుల్ కద్ర్ (కద్ర్ రాత్రి) యొక్క ఆశీర్వాదాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ రాత్రి ఇస్లామ్ ప్రకారం చాలా పవిత్రమైనది మరియు ఈ రాత్రి ఆరాధనలు 1000 నెలల ఆరాధనలకు సమానమైన సవాబ్ (పుణ్యం) ఇస్తుంది.

### మనస్సు శాంతి మరియు ఆధ్యాత్మిక శుద్ధి

ప్రపంచ వ్యామోహాల నుండి దూరంగా ఉండటం వల్ల మనస్సు శాంతి లభిస్తుంది. ఇది ఆధ్యాత్మిక శుద్ధిని కలిగిస్తుంది మరియు వ్యక్తిని దైవభక్తి వైపు మరింత దారి తీస్తుంది.

### సామాజిక బాధ్యతల నుండి విరామం

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి తన సామాజిక బాధ్యతల నుండి తాత్కాలికంగా విరామం పొందుతాడు. ఇది అతనికి తన ఆధ్యాత్మిక జీవితంపై దృష్టి పెట్టడానికి అవకాశం ఇస్తుంది.

### ఖుర్ఆన్ మరియు దైవజ్ఞానంతో సన్నిహితత్వం

తికాఫ్ సమయంలో వ్యక్తి ఖుర్ఆన్ చదవడం మరియు దాని అర్థాలను ఆలోచించడం ద్వారా దైవజ్ఞానంతో సన్నిహితత్వాన్ని పెంచుకుంటాడు.

### పాపాల నుండి పరిశుద్ధత

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి తన పాపాలకు తౌబా (పశ్చాత్తాపం) చేసుకోవడం ద్వారా పరిశుద్ధతను పొందుతాడు. ఇది అతని ఆత్మను శుద్ధి చేస్తుంది.

### సహనం మరియు శ్రద్ధ

ఎతికాఫ్ సమయంలో వ్యక్తి సహనం మరియు శ్రద్ధను అభ్యసిస్తాడు. ఇది అతని రోజువారీ జీవితంలో కూడా సహాయకరంగా ఉంటుంది.


### సమాజంలో ఐక్యత

ఎతికాఫ్ సమయంలో అనేక మంది మసీదులలో కలిసి ఉండటం వల్ల సమాజంలో ఐక్యత మరియు భ్రాతృత్వ భావం పెరుగుతుంది.

### దైవ ప్రేమ మరియు భయం

ఎతికాఫ్ వ్యక్తిని దైవ ప్రేమ మరియు భయంతో నింపుతుంది. ఇది అతని హృదయాన్ని మరింత దైవభక్తితో నింపుతుంది.

**తికాఫ్ అనేది ఒక ఆధ్యాత్మిక ప్రయాణం, ఇది వ్యక్తిని ప్రపంచ వ్యామోహాల నుండి దూరంగా ఉంచి, దైవసాన్నిధ్యంలో మునిగి ఉండే అవకాశాన్ని ఇస్తుంది. ఇది ఒక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక జీవితాన్ని మరింత శక్తివంతం చేస్తుంది.**



**సేకరణ**
**మహమ్మద్ అబ్దుల్ భారీ ఫరూక్**
**బిఎస్ సి ఎం.ఏ ఎల్.ఎల్.బి**

# ఈసీఐఎల్ లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు**

**జగదీశ్వర్ రెడ్డి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు**

**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు**



కాప్రా,వార్త మిర్రర్,మార్చి16:తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావును ఏకవచనంతో దూషించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చర్లపల్లి కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవియాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావును వ్యక్తిగత దూషణలకు పాల్పడిన జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ విధించడం సమంజసమేనని అన్నారు.పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి వైఖరి మొగుడిని కొట్టి మొగుసాలకు ఎక్కినట్లు ఉందని అన్నారు.అసెంబ్లీలో స్పీకర్ ను ఏకవచనంతో దూషించడమే కాకుండా ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు బయటకు వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొజ్జ రాఘవరెడ్డి,కె.సీతారాం రెడ్డి,చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు పెద్ది నాగరాజు గుప్తా,ఆల్లూరయ్య,పత్తి కుమార్,కాసుల పోశయ్య గౌడ్, మొసలి శ్రీనివాస్ రెడ్డి,పడమటి మల్లారెడ్డి,పెద్ది శ్రీనివాస్ గుప్తా,గోపాల్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,ముదిగొండ లింగస్వామి, నాగశేషు,జి.సత్యనారాయణ,కిషోర్,కరీమ్,బాజీ భాష, నరసింహ,అరుణ్,బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలి.

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ**





కల్వకుర్తి మార్చ్ 16 వార్త మిర్రర్ రిపోర్టర్:- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు.కల్వకుర్తి మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో దీక్షను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ"ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు.మార్చి 17 న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని అన్నారు.వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వీరపాకుల పరుశురాం మాదిగ, వీరస్వామి మాదిగ, ఇంజమూరి భాస్కర్ మాదిగ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు కానుగుల జంగయ్య జేఏసీ నాయకులుతుడుం కిరణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు రామరాజు మాదిగ మాజీ కౌన్సిలర్ లాలయ్య మాదిగ మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా నాయకులు పాలాది పరశురాములు మాదిగ,మాదిగ ఉద్యోగుల సమైక్య డివిజన్ ఉపాధ్యక్షులుముప్పిడి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులువర్షపాకుల శేఖర్ మాదిగపోలే అంజి మాదిగ వీరపాకల సురేష్ నేరటి నాని దేవరాజ్ మాదిగ  కరణ్ మాదిగ.. జగన్ మాదిగ విజయ్ మాదిగ జంగయ్య మాదిగ వీరపాకల సురేష్ మాదిగ రాజు మాదిగ మల్లేష్ మాదిగతదితరులు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం  లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం, కూచిపూడి మరియు సంగీత కచేరి ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి వర్ష రాజ్ కుమార్  తన ప్రదర్శనలో  అర్ధనారీశ్వరం స్తోత్రం, కంజదళయాదాక్షి, అన్నయ్య కీర్తన, మీరా భజన, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి స్నేహ రాంచందర్  శిష్య బృందం సంగీత కచేరి లో ఏకదంతం వినాయక, నమో శారదా, రామ రామ, శంకర పూజితేయ్, ఎందుకయ్యా సాంబశివ, అంబుజవాసిని , జయ జయ పర్య భారతి పాటలను దివ్య, అనన్య, లహరి, హితేష్ మొదలైనవారు ఆలపించారు.  కూచిపూడి  నృత్య ప్రదర్శనలో గజాననయుతం, తుంబుర  మీటేదేవ, జతిస్వరం, రామదాసు కీర్తన, జనుత శబ్దం, ఆధ్యాత్మరామాయణ కీర్తన అంశాలను తాన్యా శ్యామా, ఆధ్య, నేహా, నైతిక, సాయి శ్రీక్షిత, అవంతిక , కీర్తిక, అద్విక కృషిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు శ్రీమతి పద్మ కళ్యాణ్ గారు మరియు శ్రీ నిరంజన్  విచ్చేసి కళాకారులను అభినందించారు.




## 3 వ నేషనల్ కరాటే టైక్వాండో కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్

మాదాపూర్ వార్త మిర్రర్ : చందానగర్ ఛాంపియన్ కిక్ బాక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ డి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో 3 వ నేషనల్ కరాటే టైక్వాండో కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2025 ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అకాడమీ నిర్వహణలో ఆదివారం మేడ్చల్ లో జరిగిన కరాటే, కుంగ్ ఫూ పోటీలో పలువురు విద్యార్థులు సత్తా చాటి ప్రతిభ కనబరిచారు. ఇందులో ఎం. ధనుష్ రెడ్డి, ఎ. రోహిత్ హనుమాన్, అకిల్, గీత కృష్ణ, ఏకాంశ్ శివ దుర్గా, కె. గోవర్ధన్ లు గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకోగా ఎం. రిషికేశ్వర్ రెడ్డి, ఎ. జిష్ణు వర్ధన్, డి.పార్థు ప్రజయ్ లు సిల్వర్ మెడల్ లను దక్కిందుకున్నారు. అనంతరం యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు శిహాన్ జి. సాయి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కోచ్ లక్ష్మణ్ తో కలిసి విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం కోచ్ లక్ష్మణ్ పోటీలో ఘన విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.



## ఉప్పల వారి వివాహ వేడుకకు

## హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

### మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్


సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం. శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో. .సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఆంజనేయులు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నరేష్-హిమ బిందు నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, పాలకూర్ల గిరి గౌడ్, సాదు వెంకన్న గుప్తా తదితరులు ఉప్పల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.



## ఉత్తమ మహిళా ఉద్యోగిగా  ఏపీవో మెండె దివ్యశ్రీ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 16

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ మండల ఉపాధి హామీ పథకం లో తన అద్భుతమైన సేవలను అందించిన అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏపీవో) మెండె దివ్యశ్రీ ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఎంపికయ్యారు. దివ్యశ్రీ తన కృషి, నిబద్ధత, పట్టుదలతో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళా శక్తికి నిలువుటద్దంగా నిలిచారు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతంగా అమలు చేసి, అనేక కుటుంబాలకు ఉపాధి కల్పనలో కీలక భూమిక పోషించారు. ఆమెకు ఈ గుర్తింపు లభించడం ద్వారా, సమాజంలో మహిళా సాధికారతకు ఆమె చూపించిన మార్గదర్శకత్వానికి, సేవా స్ఫూర్తికి ఘనమైన ప్రతిఫలంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారము  ఆమెను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సన్మానించారు.



## శ్రీకృష్ణ నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని

## మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కి వినతి

### శ్రీకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ లేక నూతనంగా ఇండ్లు కట్టుకునే వారికి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు కరెంటు మీటర్ల పర్మిషన్ ఇవ్వకుండా కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈరోజు శ్రీకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు కుందేటి మురళి యాదవ్ గారు మరియు బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ని కలిసి కాలనీలో వెంటనే కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది దానికి స్పందించిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి గారు ఈనెల 18వ తారీకు మంగళవారం ఉదయం ఏడు గంటలకు కాలనీని సందర్శించి ఆ యొక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, శ్రీకృష్ణ నగర్ కాలనీ వాసులు భరతమాత కాన్సెప్ట్ స్కూల్ అధినేత బ్రహ్మయ్య,బత్తుల లింగస్వామి గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,గోధుమ గడ్డ వెంకటరెడ్డి,మునగాల రాజశేఖర్ రెడ్డి,వంటల గణేష్ యాదవ్,సుర్వి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## లయన్ సముద్రాల కృష్ణమూర్తికి ఘనంగా సన్మానం


కాప్రా,వార్త మిర్రర్,మార్చ్16:లైన్స్ క్లబ్ లో చేరి 33 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశేష సేవలను అందిస్తున్న హౌసింగ్ బోర్డ్ మీర్పేట్ డివిజన్ కు చెందిన సముద్రాల కృష్ణమూర్తిని లయన్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్,లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి ఆదివారం సముద్రాల కృష్ణమూర్తి నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు,జిల్లా గవర్నర్ కృష్ణ ప్రసాద్, రాములు, రాంచందర్,రమేష్,జగదీశ్వర్ రెడ్డి,సూర్య ప్రకాష్, నారాయణ రావు, అంజిరెడ్డి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత

## ఆర్థికంగా ఎదగాలి - గుండె గణేష్ ముదిరాజ్



మియాపూర్ వార్త మిర్రర్ : ప్రతీ ఒక్కరు ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలపై ఆధార పడకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మియాపూర్ డివిజన్ లోని మక్త చౌరస్తా లో అశోక్ అనే వ్యక్తి నూతనంగా ఏర్పాటు చేసిన చెరుకు రసం బండి నీ అయన ముఖ్యాతిధిగా హాజరై ప్రారంభించారు. వేసవి కాలం లో చెరుకు రసం ఆరోగ్యానికి చాలా మంచిదనీ, అందరూ ఇతర పానీయాలా జోలికి వెళ్లకుండా చెరుకు రసం తీసుకోవాలనీ సూచించారు.వ్యాపారం మంచిగా జరిగి లాభాలు బాగా అర్జించి అశోక్ మంచి స్థాయిలోకీ రావాలని కోరారు.



## జెరిపేటి రాజు కు శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువనాయకులు జేరిపాటి రాజు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు  ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు శరత్, వంశీ, కృష్ణ, ప్రవీణ్, సాయి, చారి, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## సిఎస్ నగర్ కాలనీ

## సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రఘురాం రెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్16:కాప్రా డివిజన్ పరిధిలోని సిఎస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రఘురాం రెడ్డి ప్రధాన కార్యదర్శిగా రచన రెడ్డిలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా లక్ష్మీ ప్రసాద్,సంయుక్త కార్యదర్శిగా కరుణాకరన్,కోశాధికారిగా సరితా సంతోష్, సలహాదారులుగా రాధాకృష్ణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ లో ధర్నాలు, నిరసనలు నిషేధిస్తూ విసి

## ఈ నెల 13 న విడుదల చేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ - జీవన్ ఏబీవీపీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 16.... ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎబివిపి ఆధ్వర్యంలో ఆదివారం సర్క్యులర్ పేపర్ ను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా జాతీయ నాయకుడు జీవన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలం ఉస్మానియా విశ్వవిద్యాలయం అన్నారు. వందేమాతరం ఉద్యమం నుండి మొదలై తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలకు ఊతమిచ్చింది... పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల గుండె చప్పుడు, చదువుల తల్లి, రాష్ట్రానికి ఉద్యమ స్ఫూర్తిని నేర్పిన గడ్డ ఉస్మానియా. అలాంటి ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు నిర్వహించ వద్దు, నినాదాలు చేయవద్దు, గొంతు ఎత్త వద్దు, అధికారులు తప్పు చేస్తే ప్రశ్నించకూడదు అనే నిబంధనలో పెట్టడం దారుణమైన చర్య అన్నారు. ఉపాధ్యాయులు క్లాసులు చెప్పకపోతే మా క్లాస్ చెప్పండి అని గొంతు ఎత్తకుండా, లైబ్రరీలు సరిగ్గా లేవని, హాస్టల్లో భోజన పరిస్థితి మరి అత్యంత దరిద్రంగా ఉంది మాకు నాణ్యమైన భోజనం పెట్టండి, మౌలిక వసతులు సరిగ్గా లేవు వాటిని కల్పించండి అడుగుతే కూడా కేసులు పెడతాం అనడం హేమమైన చర్య అన్నారు. విద్యార్థులు ధర్నాలు చేస్తే అక్రమ కేసులు పెడుతాం ప్రజాపాలన పేరుతో ప్రగల్భాలు పలుకుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము చేత నియమించబడ్డ విసి కుమార్ కఠినమైన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థుల హక్కులను కాలరాస్తూ సర్క్యులర్ విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాగంలో ప్రజలకు విద్యార్థులకు కల్పించిన ఆర్టికల్ - 19(పౌరుని స్వేచ్ఛని) హరించి విద్యార్థుల యొక్క హక్కులను కాలరాయడమే అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని విద్యార్థులు లోకం భావిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఓయూ తీసుకువచ్చిన సర్కులర్ కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.



## అడ్వర్టైజ్మెంట్ మెంట్ బోర్డుల పన్నులను వసూలు చేయాలి

### బతుకు దెరువు అవకాశాలకు ఇబ్బంది కలిగించవద్దు

### శాసన మండలిలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 16:అడ్వర్టైజ్మెంట్ బోర్డుల పన్నులను ప్రభుత్వం వసూళ్లు చేయాలని శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరామ్ శాసనమండలి చైర్మన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.పన్నులు వసూళ్లు చేయకపోవడం వల్ల అడ్వర్టైజ్మెంట్ రంగంలో ఉన్న చిరు వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు.గత సంవత్సరం మార్చి నెలలో పాత అడ్వర్టైజ్మెంట్ మెంట్ పద్ధతిని మార్చి కొత్త అడ్వర్టైజ్మెంట్ విధానాన్ని తీసుకువస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా అప్పటి వరకు ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డ్ ల మీద పన్నులు వసూళ్లు చేయవద్దని ఆదేశించడం వల్ల ఎంతో మంది చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొత్త పాలసీని తీసుకొచ్చేవరకు పాత వాటిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో అడ్వర్టైజ్మెంట్ బోర్డులను ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారస్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పన్నులు తీసుకోకపోవడం వల్ల అడ్వర్టైజ్మెంట్ బోర్డులు అనుమతి లేకుండా కొనసాగుతున్నాయని,ఈ నెపంతో వాటిని తీసివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారులు పన్నులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.కొత్త విధానం తీసుకువచ్చే వరకు పాత అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు నెలవారీగా నైనా పన్నులు వసూలు చేయాలని ఆయన కోరారు. కొత్త విధానం వచ్చిన తర్వాత ఆ ప్రకారంగా పన్నులు విధిస్తే వారు చెల్లిస్తారని ఆయన అన్నారు.వేలాదిమంది చిరు వ్యాపారులు అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్నరాని,వారి పరిస్థితి "దినదిన గండం నూరేళ్ల ఆయుషు" అన్న విధంగా ఉందన్నారు.ప్రతి రోజు భయంతో వాళ్ళు వ్యాపారం చేసుకో లేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మంది వేల మంది ఈ అడ్వర్టైజ్మెంట్ బోర్డులపై ఆధారపడి బతుకుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.వాళ్ళ బతుకుదెరువు అవకాశాలకు ఇబ్బంది కలిగించవద్దని ఆయన కోరారు.



## ప్రభుత్వం పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి


### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య డిమాండ్

కొండ మల్లేపల్లి మార్చి 16 వార్త మిర్రర్:కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 115 భూమిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే నిర్వహిస్తున్న కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న భూమిలో కొంతమందికి పట్టాలు ఇవ్వలేదని వెంటనే పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో నిర్మిస్తున్న ఇండ్లను కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో, 25 సంవత్సరాలుగా పేదలు ఎదుర్కొంటున్న మంచినీటి విద్యుత్ డ్రైనేజీ రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు మల్లెపల్లి మండల కేంద్రంలో కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా పాత ఊరిలో రోడ్లు డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని అలాగే వినాయక నగర్ లో బండ మీద మంచినీటి సమస్య ఏర్పడిందని దీని మూలంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.. ఈ గ్రామంలో కొంతకాలంగా ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని వెంటనే ఉపాధి పనులు ప్రారంభించి గ్రామంలో జాబు కార్డు ఉన్నవారందరికీ పని కల్పించి ఆదుకోవాలని పరిశీలన బృందం దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న సంతలో రైతుల కోసం సొంతకొచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ముఖ్యంగా నీరు నీడ సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా ఈ గ్రామంలో చాలా మంది పేదలకు చాలాసార్లు దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఇవ్వడం లేదని అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 24న ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావాలి కృష్ణయ్య.సత్యనారాయణ చారి.బి లక్ష్మమ్మ.జీ రమాదేవి శంకరాచారి నార బత్తుల వెంకటయ్య,గుంటోజు సుజాత. కలమ్మ.నిషితతదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ బీసీ బాలుర గురుకుల పాఠశాలల్లో బ్యాగ్ లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

దేవరకొండ మార్చి 16 వార్త మిర్రర్ :మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ గురుకులంలో 6,7,8,9 తరగతి లో 2025-26, విద్యా సంవత్సరా నికి మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల అయ్యిందని దేవరకొండ కొలముంతాలపహాడ్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సాగర్ తెలిపారు. అదివారం ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మిగిలి పోయిన సీట్లకు నోటిఫికేషన్ విడుదలై నట్లు దరఖాస్తు చేసుకోవడానికి మార్చ్ 6,2025 నుండి మార్చ్ 31 వరకు ఉందని దరఖాస్తు ఫీజు రూ.150లు మాత్రమే అని అయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 2025 నెలలో పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సినవి భోనఫైడ్, ఆధార్ కార్డ్, అభ్యర్థి ఫోటో, సంతకం, ఫోన్ నెంబర్, ఇమెయిల్ ఐడి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలని అయన సూచించారు. 6వ తరగతి ప్రవేశానికి 12 సంవత్సరాలు మించకూడదని ఇందులో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాలు సడలింపు ఉంటుందని అయన తెలిపారు.ప్రవేశ పరీక్షకు అర్హతగల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల www.mjptbcwreis.telangana.gov.in కోసం, అధికారిక వెబ్సైట్ను సందర్శించాలని ప్రిన్సిపాల్ సూచించారు.






## వివిధ అభివృద్ధి పనులను

## శంకుస్థాపన చేసిన ఎం.ఎల్.ఏ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 16జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో 6 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 3కోట్ల 25 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజీ రెడ్డి, డిఇఓ రామ్ నాయక్, ఈఈ అనిత సింగ్, తహసీల్దార్ ఖయ్యూమ్, ఎంపీవో, ప్రిన్సిపాల్ శోభారాణి, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో

## -కె చంద్రశేఖర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ అక్కనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990- 91 (ఎస్ ఎస్ సి) బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో తన మిత్రుడు కే చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి వారి మిత్ర బృందం, ఈ సందర్భంగా బండారు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కే చంద్రశేఖర్ రెడ్డి తన పూర్వ విద్యార్థులను కలవాలని ఉద్దేశంతో, తన సొంత ఖర్చులతో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు అభినందిస్తున్నానని తెలిపారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..... శ్రీరాం శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 16.... తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ పేర్కొన్నారు. అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై కించపరిచే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ కి ప్రత్యేక గౌరవం అధికారులు ఉంటాయని గుర్తు చేశారు. అధికారం దక్కక పోవడంతో నిస్పృహలతో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని శ్రీరామ్ శివకుమార్ ఆరోపించారు.



## రాయికల్ లో పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంప ఆనందం, ప్రధాన కార్యదర్శి పిప్పరి గంగాధర్, కోశాధికారి చింత అశోక్, పట్టణ అధ్యక్షులు కూరగాయల రవి, రాష్ట్ర నాయకులు ఎలుగందుల సత్యనారాయణ, పట్టణ నాయకులు గరిపెల్లి శ్రీనివాస్, పవన్, చింత శివకుమార్, లింగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మహిళా ఐకాన్

## అవార్డు అందుకున్న న్యాయవాది అల్లే వనిత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 16 అతి తక్కువ కాలంలోనే మహిళ న్యాయవాది గా మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తూ న్యాయ రంగంలో రాణిస్తున్న రాయికల్ పట్టణానికి చెందిన అల్లే వనిత ను లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ఉమెన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసారు. ఆదివారం రోజు ఉమ్మడి జిల్లా కేంద్రం కరీంనగర్ లో జరిగిన అవార్డు స్వీకరణ సమావేశంలో ఆమె అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నక్క అశోక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి ప్రతిభ కనబరచడం అభినందనీయమని నేటి మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన న్యాయవాది వనిత కు ఈ అవార్డు దక్కడం అభినందనీయం అని, ఎందరో మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని విద్య, వైద్య వ్యాపార, వృత్తి, మరియు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని ఆయన సూచించారు.



## నాకాభంది నిర్వహించిన రూరల్ పోలీసులు

మిర్యాలగూడ మార్చి 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఆదివారం రాత్రి ప్రధాన రోడ్లపై నాకాబంది నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేయడమే కాక అపరిచిత వ్యక్తులను ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, ఏఎస్ఐ ఉమాపతి, కానిస్టేబుల్స్ మహేష్, నాగయ్య, జానీ, ప్రసాద్ పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 16 జగిత్యాల జిల్లా రాయికల్ మండల భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 2001 -2002 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. గడిచిన ఆ పాత బాల్య విద్యాభ్యాస క్షణాలను జ్ఞాప్తికి తెచ్చుకొని ఆనందించడం జరిగింది. ఎక్కడ ఉన్నా మరవని ఈ స్నేహం ఎల్లకాలం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించడం జరిగింది. అనంతరం విద్య బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కామని లక్ష్మణ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, కూరగాయల సురేష్, జక్కుల చంద్రశేఖర్, పడకంటి శ్రీనివాస్, బొల్లె చిన్నయ్య, గుర్రం మారుతీ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్కనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - 34 ఏండ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న 1990-91 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు

నల్గొండ వార్త మిర్రర్ ప్రతినిధి

అక్కనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1990-91 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కే చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కె చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న మనము నేడు ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. 34 ఏళ్ళ తరువాత మనమందరం కలవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పూర్వ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కే చంద్రశేఖర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, బండారు సుధాకర్ రెడ్డి, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ గూటికి చేరిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్.

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..మార్చి : 16 ...

బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. మాజీ ఎంపీటీసీ జంగయ్య ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ మారుతుందన్నారు. అందువల్ల బీజేపీ, బీఆర్ఎస్ నుంచి రోజూ వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ పై అహంకారపూరిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి బేషరత్తుగా క్షమాపణలు చెప్పకుంటే కాంగ్రెస్ క్యాడర్ తగిన బుద్ధి చెబుతుందన్నారు రోజురోజుకు బీఆర్ఎస్ దిగజారిపోందన్నారు. అది తట్టుకోలేక అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని కేఎల్ఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు, ఉచిత విద్యుత్, బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



మిర్యాలగూడ , మార్చి 16:-( వార్త మిర్రర్) సుమారు 40-45 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి విష్ణుపురం- కొండ్ర పోలు రైల్వే స్టేషన్ల మధ్య దామరచ ర్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వెళ్లే రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రైలు కింద పడి చనిపోయినాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు దీనిపైన నల్గొండ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.రామకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పైన తెలిపిన మృతుని గురించి ఏదైనా సమాచారం తెలిసినచో ఫోన్ నెంబర్లకు 8712658595,9701379708 ఇవ్వాలన్నారు



## ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### ఇంటింటి సర్వేలో మల్లేష్

మిర్యాలగూడ, మార్చి 16:-( వార్త మిర్రర్) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మనుల అరుణ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కౌసల్య, లలిత, అరుణ, రావులమ్మ, లక్ష్మి, నర్సమ్మ, వీరయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలి.

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 16సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పోచంపల్లి బ్యాంక్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ"ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు.మార్చి 17 న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని అన్నారు.వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్, ఉబ్బు వెంకటయ్య, ఉదరి నరసింహ, బక్క శ్రీనాథ్,ఆరుట్ల లింగస్వామి,ఉదరి వెంకటేష్ మాహాజన్, దొనకొండ కృష్ణ, బండమీది ఎల్లయ్య, కట్టెల లింగస్వామి, ఎర్ర గౌతం, ఎర్ర శంకర్, ముత్యాల గణేష్,బోదుల లింగస్వామి,ఉదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్, గణేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ చౌరస్తా లో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దహనం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 16

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బస్ చౌరస్తాలో టిపిసిసి పిలుపు మేరకు దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ కుమార్ ను దొర అహంకారంతో అనుచితల గా అభిమానపరిచిన గుంతకండ్ల జగదీష్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మలను చౌటుప్పల్ బ్లాక్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ పార్లమెంటులో గాని, అసెంబ్లీలో గాని స్పీకర్ హెరీదాలో ఉన్న వారిని గౌరవించాలనీ,వారు ఆ సభకు సుప్రీం, బిఆర్ఎస్ నాయకులు అహంకార ధోరణితో స్పీకర్ ని 'ఈ సభ నీ సొంతం కాదు' అనే పదాన్ని ఏక వచనంతో మాట్లాడి అవమానించారనీ, శాసనసభకు స్పీకర్ సుప్రీం ఆయనను క్వశ్చన్ చేసే అధికారం ఎవరికి ఉండకూడదు, స్పీకర్ మాట్లాడకూడదన్నారు. దళిత బిడ్డపై అహంకారపూరితంగా మాట్లాడడం దురహంకారమని అన్నారు. గుంటకండ్ల జగదీష్ రెడ్డి వాక్యాలుదురహంకారానికి నిదర్శనం అని దళిత అసెంబ్లీ స్పీకర్ ను అవమానించడం దురదృష్టకరమన్నారు. బేశరత్తుగా దళిత వర్గాలకు వెంటనే బిఆర్ఎస్ సభ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి అన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకులు ఇంద్రసేనా రెడ్డి మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, ఉదరి నర్సింహా, పాక చిరంజీవి, దొనకొండ కృష్ణ, బొంగు జంగయ్య, బండమీది వెంకటేష్, ఉడుగు శ్రీనివాస్, బొబ్బిళ్ళ మురళి, బొడిగె బాలకృష్ణ, రావుల స్వామి, చెరుకు లింగస్వామి,చెంచల శ్రీనివాస్, వీరమల్ల సత్తయ్య, మాధవి గోపాల్,ఆవుల యేసు, రావుల స్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి తొర్పునూరు శ్రీకాంత్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహేశ్వరం చౌరస్తాలో కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దాహనం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..మార్చి : 16 ...మహేశ్వరం నియోజకవర్గం ఎక్స్ రోడ్ చౌరస్తా లో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దాహనం చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడు శివ మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మహేశ్వర గ్రామ శాఖ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు,గోల్కొండ శ్రీనివాస్ మాజీ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ అమీర్పేట్ ,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ అమీర్‌పెట్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు పెంజర్ల యాదయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## పవిత్ర రంజాన్ మాసంలో సంస్థాన్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మసీద్ ఏ మహబూబియా పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్ద యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో నారాయణపూర్ మండలంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు యూసుఫ్ బాబా, గాలిబ్ హుస్సేన్ షరీఫ్, జహంగీర్ అయాన్ షరీఫ్, మునుగోడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మైనార్టీ నాయకులు రహీమ్ షరీఫ్, యూనస్ అజ్గర్ రియాజ్, ఆమెన్ షరీఫ్, వసీం మజీద్, కమిటీ అధ్యక్షుడు హాషం, గౌస్ ఖురేషి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక జీవితాన్ని మరింత శక్తివంతం చేయాలని, కోరుకున్నారు తదానంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు,



## ఫెడరేషన్ అఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం

### సంపూర్ణ మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..మార్చి : 16 ... ఫెడరేషన్ అఫ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటిపన్ను విపరీతంగా పెంచిన ఇంటి టాక్స్ ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గత రెండు నెలలుగా ఫెడరేషన్ చేస్తున్న పోరాటం మీ అందరికీ తెలిసిందే. అన్ని వర్గాలను, పార్టీలను కలుపుకొని పోవాలనే ఉద్దేశంతో ఆదివారం ఓల్డ్ గాయత్రీ నగర్ కమ్యూనిటీ హాల్ లో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ గౌడ్ , బి ఎస్ పి మీర్పేట్ ఇంచార్జ్ ఇందుమతి సిపిఐ సెక్రటరీ చంద్ర శేఖర్ రెడ్డి , దశరథ్ ,సిపిఎం సెక్రటరీ యాదయ్య , ప్రకాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులందరు ఫెడరేషన్ హౌస్ టాక్స్ తగ్గింపుకు చేస్తున్న ప్రయత్నాలకు, సంపూర్ణ మద్దతు కోరడమైనది టాక్స్ తగ్గించే వరకు అందరం కలిసి పోరాటం చేయవలెనని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చేయవలెనని అన్ని పార్టీల ప్రతినిధులు తీర్మానం చేయడం.జరిగింది. ఫెడరేషన్ ఆహ్వానాన్ని మన్నించి సమావేశానికి వచ్చిన అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు ఈ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వెంకటయ్య, ప్రేమ్ చందర్ రెడ్డి, శాంతమూర్తి, వై దేశాయ్ రెడ్డి, కేశవ రావు, శ్రవణ్, కిరణ్ సుధాకేశవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న పసిడి ధరలకు బ్రేక్.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. మనం కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరుగుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి..బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. మనం కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరుగుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే, మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. ఇటీవల 24 క్యారెట్ల బంగారం 90వేలకు చేరువైంది.. వెండి ఏకంగా లక్ష మార్కును దాటి పరుగులు తీస్తోంది.. తాజాగా.. పెరుగుతున్న ధరలకు బ్రేక్ పడింది.. (17 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,190, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.89,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,02,900 గా ఉంది.